

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -180 | పేజీలు - 8 | వెల - 03/- | శుక్రవారం 9 అక్టోబర్ 2026

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ

మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి

డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని

కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య



న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మిగతాది 2లో...

నింగికెగిసిన నటదిగ్గజం

బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత

గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు

తెల్లవారుజామున 5:20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడి

మూడు జాతీయ అవార్డులు, పలు ఫిలింఫేర్ పురస్కారాలు అందుకున్న నానా

'నటసామ్రాట్' చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డు





కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు సాహిత్య నోబెల్

సరికొత్త సాహిత్య ప్రక్రియలను సృష్టించినందుకు ఈ గౌరవం

గోదావరి-కావేరి లింక్‌పై ప్రతిపాదనలు!

ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ..

ప్రాజెక్టులకు సహాయం అందించాలని విజ్ఞప్తి

రాష్ట్ర అభివృద్ధిపై ప్రధానితో కీలక చర్చలు

పోలవరం, గోదావరి పుష్కరాలపై చర్చ

ఎల్‌నినో ప్రభావాన్ని వివరించిన సీఎం

నదుల అనుసంధానంపై ప్రతిపాదనలు

పోర్టుల అభివృద్ధికి 20 వేల ఎకరాలివ్వండి

20,378 ఎకరాల భూములు కేటాయించాలి

పంటల ఎగుమతులకు సహకరించాలి



పోలవరంవద్ద ఐకానిక్ వంతెనకు నిధులివ్వండి

బీచ్ రోడ్ ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సారించాలి

మంత్రి నితిన్ గడ్కరీతో భేటీలో సిఎం వినతి

కేంద్రానికి సిఎం చంద్రబాబు పలు విజ్ఞప్తులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక పరిస్థితి, నీటిపారుదల, మౌలిక వసతులు, కరువు పరిస్థితులు సహా పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. మిగతాది 2లో...

ఐటీ దిగ్గజ కంపెనీలపై అమెరికా కొరడా...

గ్రీన్ కార్డు ప్రక్రియ నిలిపివేత!

మైక్రోసాఫ్ట్, అడోబ్‌తో పాటు ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి భారత ఐటీ కంపెనీల సస్పెన్షన్

పెర్మ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నుంచి ఈ కంపెనీలను నిలిపివేస్తున్నట్టు ప్రకటన

అమెరికన్ ఉద్యోగులను తొలగించి విదేశీయులను నియమించుకుంటున్నారని ఆరోపణ

ప్రస్తుత హెచ్-1బీ వీసాలపై ప్రభావం లేదు, కానీ గ్రీన్ కార్డు దరఖాస్తులు నిలిపివేత

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

అమెరికాలో పనిచేస్తున్న వేలాది మంది విదేశీ ఉద్యోగులకు, ముఖ్యంగా భారతీయులకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగులకు శాశ్వత నివాసం (గ్రీన్ కార్డు) కల్పించే ప్రక్రియలో కీలకమైన 'శాశ్వత కార్మిక ధ్రువీకరణ (పెర్మ్)' కార్యక్రమం నుంచి మైక్రోసాఫ్ట్, మిగతాది 2లో...



పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు

జీఎస్టీ రేట్లలో ఊరట.. ఈసారి లేని మార్పులు

57వ జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు!



న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

జీఎస్టీ కౌన్సిల్ గురువారం (అక్టోబర్ 08) ఢిల్లీలోని భారత్ మండపంలో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఈ కౌన్సిల్ ఒక కీలకమైన, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, జీఎస్టీ కింద ఎటువంటిమిగతాది 2లో...

ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యమన్న వైసీపీ

బీసీలను చంద్రబాబు మోసం చేస్తున్నారని ఆరోపణ

ఈ అంశాన్ని ప్రజల్లోకి



రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారు

ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో సీఎం రేవంత్

ఓటమి భయంతో పేదల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర అంటూ రేవంత్ ఫైర్

ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణకు బీజేపీ ప్లాన్ అంటూ ఆరోపణలు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్

ఓట్లు తీసేస్తే రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారని హెచ్చరిక



న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. మిగతాది 2లో...

లడ్డూలో అక్రమాలు నిజమే

తీర్థం ఇస్తే తాగరు.. తాగినట్టు నటిస్తారు..

ఇదే వారు పాటించే సెక్యులరిజం: తిరుపతిలో విజయసాయి రెడ్డి

కొందరికి తీర్థం ఇస్తే.. వేళ్ల సందుల నుంచి వదిలేస్తారన్న విజయసాయి

ఏపీలో తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా



బ్యాలెట్ పేపర్ల విధానంలోనే స్థానిక ఎన్నికలు

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే స్థానిక ఎన్నికలు: ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్

జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

స్థానిక ఎన్నికలకు అధికారం యంత్రాంగం సిద్ధంగా ఉందని వెల్లడి

అమరావతి అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో మిగతాది 2లో...



వ్యక్తులు కాదు వ్యవస్థే ముఖ్యం

: ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

ఐటీడీపీ కమిటీలను త్వరగా నియమించాలని ఆదేశం



అమరావతి అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలమిగతాది 2లో...

మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

నింగికెగిసిన నట దిగ్గజం

బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి.ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.



ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. 1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'వజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది.ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. 'వెల్కమ్' (2007), 'వెల్కమ్ బ్యాక్' (2015) చిత్రాలలో ఆయన పోషించిన 'ఉదయ్ శెట్టి' పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'రాజ్‌నీతి' చిత్రంలో ఆయన నటనకు ఫిలింఫేర్ అవార్డుకు నామినేట్ అయ్యారు. తన అద్భుత నట ప్రస్థానంలో మూడు జాతీయ అవార్డులను అందుకున్నారు. 2016లో మరాఠీ చిత్రం 'నటసామ్రాట్'లో ప్రదర్శించిన అసమాన నటనకు గాను ఆయన ఫిలింఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని గెలుచుకున్నారు. నటుడిగానే కాకుండా 'యశ్వంత్', 'వజూద్', 'ఆంచ్' వంటి చిత్రాల్లో నేపథ్య గాయకుడిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. నానా పటేకర్ మృతితో భారతీయ సినిమా ఓ గొప్ప నటుడిని కోల్పోయిందని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. "2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు.ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

వ్యక్తులు కాదు వ్యవస్థే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

లడ్డూలో అక్రమాలు నిజమే

తిరుపతిలో విజయసాయి రెడ్డి

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొందరు ఆలయాలకు వెళ్లినప్పుడు అర్చకులు తీర్థం ఇస్తే, తాగినట్లు నటిస్తూ వేళ్ల సందుల్లోంచి కిందకు వదిలేస్తారని, ఇదే వారు పాటించే సెక్యులరిజం అని ఆయన విమర్శించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, తాను స్వచ్ఛమైన హిందువునని, ఇతర మతాల ప్రార్థనా స్థలాలకు కూడా వెళతానని అన్నారు.ఈ సందర్భంగా ఏపీలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసేలా తమ పార్టీ ఉంటుందని తెలిపారు. అధికార టీడీపీ కూటమి, ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ తర్వాత తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిలబడుతూ, ప్రభుత్వం, ప్రతిపక్షంపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం వివాదంపై కూడా సాయిరెడ్డి స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీలో అక్రమాలు జరిగాయని అంగీకరించారు. అయితే, ప్రసాదంలో జంతు కొవ్వు ఉందన్న ఆరోపణలను ఆయన గట్టిగా ఖండించారు. తాము కిలో నెయ్యిని రూ. 320-400 మధ్య కొంటే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 658కి కొంటోందని, బహిరంగ మార్కెట్‌లో స్వచ్ఛమైన నెయ్యి ధర రూ. 1,000 పైనే ఉందని పేర్కొంటూ నెయ్యి నాణ్యతను ప్రశ్నించారు.కడప జిల్లాలోని కొన్ని ఆలయాల్లోకి ఇప్పటికీ దళితులను అనుమతించడం లేదని ఆరోపించిన ఆయన... తమ పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వివక్ష చూపేవారికి కఠిన శిక్షలు, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు.

బ్యాలెట్ పేపర్ల విధానంలోనే స్థానిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత రెండు నెలలుగా ఎన్నికల ఏర్పాట్లపై కసరత్తు చేస్తున్నామని, అధికారులు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల విధానంలోనే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 2026 ఫిబ్రవరి 5వ తేదీ నాటి ఫోటో ఓటర్ల జాబితాను ఈ ఎన్నికలకు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా త్వరలో ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

ఈనెల 16న విశాఖలో వైసీపీ 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన'

అమరావతి అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

ఉత్తరాంధ్రలోని బీసీ వర్గాల గొంతుకను బలంగా వినిపించేందుకు వైసీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలో 'ఉత్తరాంధ్ర బీసీ గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరుకానున్నారని తెలిపింది.ప్రధానంగా రెండు కీలక అంశాలపై ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి. రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని వెల్లడించాయి. అదే సమయంలో రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన బీసీ నేతలు, కార్యకర్తలపై జరుగుతున్న భౌతిక దాడులను, అన్యాయాలను ఈ వేదిక నుంచి తీవ్రంగా ఖండించాలని నిర్ణయించినట్లు తెలిపాయి.

రేపు రిజర్వేషన్లు కూడా తీసేస్తారు

(మొదటి పేజీ తరువాయి)



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు.ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు.సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు," అని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి 'విభజించు-పాలించు' ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. "ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది," అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

గోదావరి-కావేరి లింక్‌పై ప్రతిపాదనలు!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా గోదావరి--కావేరి నదుల అనుసంధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. భేటీ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా మోదీ అందించిన సేవలను ప్రస్తావిస్తూ.. దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, సుపరిపాలనతో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేసుకుని వికసిత్ భారత్ లక్ష్యం వైపు దేశాన్ని నడిపిస్తున్నారని చంద్రబాబు అభినందించారు.గోదావరి వరద జలాల్లో కొంత భాగాన్ని సమర్థంగా వినియోగించి దక్షిణాది రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చేలా నదుల అనుసంధానంపై సాంకేతిక అధ్యయనం చేపట్టాలని చంద్రబాబు ప్రతిపాదించారు. గోదావరి--కావేరి అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రస్తుతం గోదావరి నుంచి సముద్రంలోకి భారీగా నీరు వెళ్లిపోతున్న నేపథ్యంలో ఈ నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించే మార్గాలను పరిశీలించాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు పురోగతి, నిర్మాణం, పునరావాస పనులపైనా చంద్రబాబు వివరాలు అందించారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, దీనికి కేంద్రం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు. 2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఘాట్లు, రహదారులు, పారిశుద్ధ్యం, భద్రత తదితర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడి వ్యవసాయ రంగంపై ప్రభావం పడిందని చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. 2026 ఖరీఫ్ సీజన్‌లో 21 జిల్లాల్లోని 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు మధ్య సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53.4 శాతం లోటు నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కరువు నివారణ, రైతులకు ఉపశమన చర్యల కోసం ప్రత్యేక కేంద్ర సాయం అందించాలని సీఎం కోరారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ వంటి కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. విశాఖ మెట్రో, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు ఆమోదం కోసం ప్రధాని వద్ద ప్రతిపాదనలు ఉంచనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, వ్యవసాయ రంగంలో కొత్త సంస్థల ఏర్పాటు, బాహ్య సహాయంతో అమలవుతున్న ప్రాజెక్టులకు కేంద్ర వాటా వంటి అంశాలపైనా సీఎం చర్చించారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లిన ఈ భేటీలో.. ముఖ్యంగా నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారంగా గోదావరి--కావేరి అనుసంధానానికి కేంద్రం నుంచి వచ్చే స్పందనపై ఆసక్తి నెలకొంది. అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌లో పోర్టు ఆధారిత పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని సుమారు 20,378 ఎకరాల ఉప్పు భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురోభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం పరిధిలో ఉన్న ఉప్పు భూములను రాష్ట్రానికి కేటాయించడం ద్వారా పోర్టుల విస్తరణ, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన సులభతరం అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు. పోర్టు ఆధారిత పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం ఈ భూములను వినియోగించుకోవడానికి వీలుగా బదలాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పోర్టులకు అవసరమైన కనెక్టివిటీ రోడ్లు, రైల్వే లైన్లు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలకు ఈ భూములు అత్యంత కీలకమని, దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపామని ఆయన గుర్తుచేశారు. ఇదే సమావేశంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలపైనా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పండిస్తున్న మిర్చి, పొగాకు, ఆక్వా వంటి వాణిజ్య ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో విశేషమైన ఆదరణ ఉందని, వాటి ఎగుమతులను ప్రోత్సహించేందుకు కేంద్ర వాణిజ్య శాఖ తగిన సహకారం అందించాలని కోరారు. ఈ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను కల్పించడంతో పాటు, నాణ్యతా ప్రమాణాల పెంపుదల, ప్రాసెసింగ్ సదుపాయాలు బలోపేతానికి కేంద్రం చేయూతనివ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థనలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

ఐటీ దిగ్గజ కంపెనీలపై అమెరికా కొరడా..

(మొదటి పేజీ తరువాయి)

అడోబ్‌తో పాటు పలు భారత ఐటీ దిగ్గజ కంపెనీలను సస్పెండ్ చేస్తున్నట్టు గురువారం ప్రకటించింది. ఈ జాబితాలో కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, క్యాప్‌జెమినీ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.

ఈ నిర్ణయంతో అమెరికా కార్మిక శాఖ ఇకపై ఈ కంపెనీల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులను స్వీకరించదు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించదు. అయితే, ఈ చర్యల ప్రభావం ప్రస్తుత హెచ్-1బీ వీసాలపై ఉండదని, కేవలం గ్రీన్ కార్డు మంజూరు ప్రక్రియపైనే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కంపెనీలలో పనిచేస్తున్న విదేశీయులు గ్రీన్ కార్డు పొందడం ఇకపై దాదాపు అసాధ్యంగా మారనుంది. ఈ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ, ముఖ్యంగా మైక్రోసాఫ్ట్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. "అమెరికాలో ఈ వ్యవస్థను మైక్రోసాఫ్ట్ కంటే ఎక్కువగా ఎవరూ దుర్వినియోగం చేయలేదు. ఆ సంస్థ సుమారు 6,000 మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించి, దాదాపు 6,300 హెచ్-1బీ వీసాలు, 3,000 గ్రీన్ కార్డులు పొందింది. ఇది అమెరికన్ల స్థానంలో విదేశీ బానిసలను నియమించుకోవడమే" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.కార్మిక శాఖ కార్యదర్శి కీత్ సోండర్‌లింగ్ మాట్లాడుతూ, 2009 నుంచి ఈ కంపెనీలు దాదాపు 30 లక్షల మంది విదేశీ కార్మికుల కోసం దరఖాస్తు చేసుకున్నాయని, వాటిలో 2,30,000 హెచ్-1బీ వీసాలు, లక్షకు పైగా పెర్మ్ సర్టిఫికేషన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సంస్థలు మోసాలకు పాల్పడుతూ, తక్కువ వేతనాలకు విదేశీయులను నియమించుకుని అమెరికన్ల ఉద్యోగాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సబ్‌పోనాలు జారీ చేశామని, పలు ఫెడరల్ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయని వెల్లడించారు.

మరోవైపు, విద్యార్థి వీసాల దుర్వినియోగం ఆరోపణలపై హార్వర్డ్, యేల్, స్టాన్‌ఫోర్డ్ సహా తొమ్మిది విశ్వవిద్యాలయాలపై కూడా ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించినట్లు ప్రకటించారు.

ఏమిటీ పెర్మ్ ప్రోగ్రాం?

అమెరికాలో ఒక విదేశీ ఉద్యోగికి గ్రీన్ కార్డు స్పాన్సర్ చేయాలంటే, సదరు ఉద్యోగానికి తగిన నైపుణ్యం, అర్హతలున్న అమెరికన్ పౌరులు ఎవరూ అందుబాటులో లేరని యజమాని నిరూపించాలి. దీనికోసం చేపట్టే ప్రక్రియే పెర్మ్. ఇది ఆమోదం పొందాకే గ్రీన్ కార్డు కోసం తదుపరి దశ అయిన ×-140 పిటిషన్‌ను దాఖలు చేయడానికి వీలవుతుంది. తాజా సస్పెన్షన్‌తో ఈ కంపెనీలకు ఆ మార్గం మూసుకుపోయింది. ఈ నిషేధం ఎప్పటివరకు కొనసాగుతుందనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.

కెనడా రచయిత్రి అన్నే కార్సన్‌కు సాహిత్య నోబెల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

సంప్రదాయ సాహిత్యంతో సరదాగా సంభాషిస్తూనే, సమకాలీన సాహిత్యం కోసం సరికొత్త రూపాలను సృష్టించిన ఆమె సాహసోపేతమైన, సృజనాత్మక రచనలకు ఈ పురస్కారం అందజేస్తున్నట్లు స్వీడిష్ అకాడమీ తన ప్రకటనలో ప్రశంసించింది.1950లో టొరంటోలో జన్మించిన అన్నే కార్సన్, కవిత్వం, అనువాదం, క్లాసికల్ స్కాలర్‌షిప్ వంటి విభిన్న రంగాలను తన రచనల్లో అద్భుతంగా మిళితం చేశారు. 1981లోనే ఆమె క్లాసిక్స్‌లో డాక్టరల్ థీసిస్ పూర్తి చేయడం ఆమె పాండిత్యానికి నిదర్శనం. సాహిత్యంలోని ప్రక్రియల మధ్య ఉన్న సరిహద్దులను చెరిపేయడం ఆమె ప్రత్యేకత. పదాల పుట్టుక నుంచి తన రచనలను ప్రారంభించడం ఆమె శైలిలో ఒక ముఖ్యమైన అంశం.

'ది గ్లాస్ ఎస్సే' (1995), 'ది బ్యూటీ ఆఫ్ ది హజ్బెండ్' (2001) వంటివి ఆమె ప్రయోగాత్మక రచనలకు కొన్ని ఉదాహరణలు. పలు విశ్వవిద్యాలయాల్లో బోధించిన కార్సన్, తేలికైన, ప్రయోగాత్మక శైలితో రచనల్లోని సరికొత్త అవకాశాలను అన్వేషించడంలో ప్రసిద్ధి చెందారు.ఈ పురస్కారం కింద ఆమెకు 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల (సుమారు 1.2 మిలియన్ డాలర్లు/రూ.11.62 కోట్లు) నగదు బహుమతి లభించనుంది. డిసెంబర్ 10న జరిగే అధికారిక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేస్తారు. కాగా, గతేడాది (2025) హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కై ఈ పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే.

పన్ను అధికారులకు అరెస్ట్ అధికారం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టులు జరగవు. జీఎస్టీ కింద అరెస్టు చేసే అధికారాన్ని కౌన్సిల్ పూర్తిగా తొలగించింది. అలాగే, ప్రాసిక్యూషన్ పరిమితిని రూ.

పెద్దకడుబూరులో క్షేత్రస్థాయి పర్యటన

తాగునీటిలో ఫ్లోరైడ్ సమస్యపై ప్రజల ఆందోళన -.శ్రీఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వినతి

ఎమ్మిగనూరు, అక్టోబర్, 8,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)

జిల్లా కలెక్టర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీఓ) ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలంలో వైపీ డాక్టర్ కె. రాజు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే కుటుంబాల వివరాలను పరిశీలించడంతో పాటు కొత్త కుటుంబాలను గుర్తించారు.అనంతరం చిన్నతుంబళం గ్రామస్తులతో సమావేశమై వారి అవసరాలు, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటిలో ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.





ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పలువురు యువకులు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నట్లు ప్రజలు తెలిపారు. నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను డాక్టర్ కె. రాజు వారికి వివరించారు. అవసరమైన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

ఇళ్ల స్థలాలు, బ్యాంకు రుణాలు, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రజలకు అందుతున్న ఇతర ప్రభుత్వ సహాయాలపై కూడా ప్రజలతో చర్చించారు. పెద్దకడుబూరు మండల ప్రజలు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన సమస్యలు, అవసరాలను నమోదు చేసి సీపీఓకు నివేదించినట్లు డాక్టర్ కె. రాజు పేర్కొన్నారు.

ముక్త్ భారత్ అభియాన్.. అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

భోజనం గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఆశ వర్కర్ ను సన్మానించిన జిల్లా అధికారులు

బండి ఆత్మకూరు, అక్టోబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):-

నంద్యాల జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీంను జిల్లా అధికారులు ప్రారంభించారు. క్షయ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ నివారణ అధికారి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.శారద భాయి ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రారంభ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత భాగస్వామ్యంతో ప్రజల్లో క్షయ వ్యాధిపై అవగాహన పెంచడం ,కమ్యూనిటీ స్థాయి కార్యక్రమాలను బలోపేతం చేయడంతో అనుకున్న లక్ష్యాలను



సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా టీవీ ముక్త గ్రామ పంచాయతీగా గత మార్చి 24వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వారిని ఘనంగా సన్మానించారు.

భోజనం పంచాయతీ సెక్రటరీ, ఆశా వర్కర్ లకు ఘన సన్మానం

టిబి ముక్తా గ్రామ పంచాయతీగా జిల్లా స్థాయిలో అవార్డు దక్కించుకున్న బండి ఆత్మకూరు మండలం, భోజన గ్రామ పంచాయతీ ఎంపికయింది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా గతంలో భోజనం గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్ర నాయక్, ఆశా వర్కర్ లలితమ్మ లు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి అధికారులు పంచాయతీ సెక్రటరీ ,ఆశా వర్కర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.

రూ.15 కోట్ల అప్పులు.. ఐపీతో చేతులెత్తేశారంటూ ఆరోపణలు!

నమ్మకం కల్పించి అప్పులు.
డబ్బులు అడిగితే కేసుల బెదిరింపులా
45 మందికి పైగా బాధితులు.
న్యాయం కోసం న్యాయపోరాటానికి సిద్ధం

కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 8(రిపబ్లిక్ న్యూస్)

రామానాయుడు పెట్టిసైడ్స్ పేరుతో డబ్బులు తీసుకుని తొలుత నమ్మకం కల్పించి అప్పులు తీసుకోవడం.. వడ్డీలు సక్రమంగా చెల్లిస్తూ విశ్వాసం పెంచుకోవడం.. ఆ తర్వాత భారీగా అప్పులు తీసుకుని వ్యాపారంలో నష్టాలు వచ్చాయంటూ ఐపీ పెట్టారని బాధితులు ఆరోపించారు. రామానాయుడు పెట్టిసైడ్స్ పేరుతో సుమారు రూ.15 కోట్ల వరకు అప్పులు తీసుకున్నారని, తమ డబ్బులు తిరిగి ఇవ్వకుండా బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రముఖ న్యాయవాది సేపూరి విజయ మోహన్



ఆరోపించారు.

గురువారం అశోక్‌నగర్‌లోని సేపూరి లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో బాధితులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వ్యవహారంలో ద 45 మందికి పైగా బాధితులు ఉన్నారని, తమ డబ్బులు అడిగిన వారిని కేసుల పేరుతో బెదిరించడం సరికాదని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.బాధితుడు ఎర్రమల నాయుడు మాట్లాడుతూ.. భాగస్వామికి తెలియకుండా షాపును తన



పేరుపై మార్చుకున్నారని ఆరోపించారు. అలాగే లోడు సరుకు పేరుతో రూ.20 లక్షలు, ఏడు తులాల బంగారం తీసుకుని తిరిగి ఇవ్వలేదని పేర్కొన్నారు. తమకు జరిగిన నష్టంపై న్యాయం చేయాలని కోరారు.

బాధితుల తరఫున న్యాయపోరాటం కొనసాగిస్తామని న్యాయవాది సేపూరి విజయ మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు సేపూరి విజయలక్ష్మి, సుమిత్రారెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, సూరిబాబు, రాజశేఖర్తో పాటు పలువురు బాధితులు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణలో భాగమే పశు వైద్య శిబిరం - రేంజర్ నాసిర్ ఝా



బండి ఆత్మకూరు, అక్టోబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):- వన్యప్రాణి సంరక్షణలో భాగంగానే ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్య పరీక్షలు జరిపించినట్లు బండి ఆత్మకూరు మండల అటవీ అధికారి నాసిర్ ఝా తెలిపారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా నంద్యాల ప్రాజెక్ట్ టైగర్ ఉప సంచాలకుల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని సింగవరం గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో పార్నపల్లి పశువైద్య అధికారి డాక్టర్ జోష్ణ సహకారంతో పశువైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు చేసి పాడి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని రేంజర్ తెలిపారు.పశువుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ, పోషకాహారం, పరిశుభ్రత, సకాలంలో పశువైద్య సేవలు పొందడం వంటి అంశాలపై వారు పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అటవీ శాఖ సిబ్బంది మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అటవీ సమీప గ్రామాల ప్రజలు సహకారం అందించాలని విన్నవించారు.అలాగే ప్రజలు,వన్యప్రాణుల మధ్య సామరస్యపూర్వక సహజీవనం వంటి ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో పశువైద్య సహాయం అందించడం ద్వారా సమాజ సంక్షేమంతో పాటు వన్యప్రాణి సంరక్షణ లక్ష్యాలకు కూడా తోడ్పాటు అందుతుందని అటవీ అధికారులు పేర్కొన్నారు.సమాజ భాగస్వామ్యంతో సంరక్షణ కార్యక్రమాలను బలోపేతం చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితోపాటు అటవీ శాఖ సిబ్బంది సింగవరం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు గుర్తుగా మెడికల్ క్యాంపు

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో ఓర్వకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య శిబిరం

ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 8(రిపబ్లిక్ న్యూస్)



ఓర్వకల్లు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నిఖా వేడుకకు హాజరైన వైసిపి శివ ప్రసాద్ రెడ్డి

పాలకొలను యువకుడు షేక్ సలాం నిఖా.. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన శివప్రసాద్ రెడ్డి



ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్) ఓర్వకల్లు మండలం: పాలకొలను గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గౌస్ మొహిద్దిన్ కుమారుడు షేక్ సలాం నిఖా కార్యక్రమం బేతంచర్లలోని మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి బావమరిది శివ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే గౌరు హయాంలోనే అభివృద్ధి.

..జిందాల్ యాజమాన్యం చొరవతో రెండు గ్రామాలకు బోర్లు.
టిడిపి గడివేముల ..మండల అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి.

గడివేముల అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్) టిడిపి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గౌరు చరితమ్మ హయాంలోని గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బుజనూరు, గ్రంధివేముల గ్రామాలలో ప్రజలు ఎల్ నినో ప్రభావంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో బూజనూరు గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే గౌరు చరితమ్మ గారి దృష్టికి తీసుకొనిపోవడంతో చరితమ్మ, గౌరు వెంకట రెడ్డిగారు జిందాల్ యాజమాన్యంతో మాట్లాడి గురువారం బుజనూరు, గ్రంధివేముల గ్రామాలలో రెండు బోర్లు వేయించారని, సహరించిన జిందాల్ యాజమాన్యానికి దిలీప్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుల సీనియారిటీకి హైకోర్టు అండ!

ఉప విద్యాశాఖాధికారి బాధ్యతలు సీనియారిటీ ప్రకారమే.. తీర్పు అమలుకు కలెక్టరేట్ ఎదుట ధర్నా

కర్నూలు, ప్రతినిధి, అక్టోబర్ 8:(రిపబ్లిక్ న్యూస్)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా ఉప విద్యాశాఖాధికారి బాధ్యతలు కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం సాగించిన పోరాటానికి హైకోర్టు తీర్పు విజయం సాధించినట్టేనని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమానంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సీనియారిటీ ప్రాతిపదికన ఉప విద్యాశాఖాధికారి బాధ్యతలు కల్పించాలనే అంశంపై ఎమ్మెల్సీ డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు చేసిన కృషి, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారుల సంఘాల పోరాటం ఫలించిందని నాయకులు తెలిపారు.



ఈ కేసులో ప్రధానోపాధ్యాయుల తరఫున న్యాయవాది వీరభద్రారెడ్డి వాదనలు వినిపించారు.హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు కలెక్టరేట్ ఎదుట పీఆర్‌టీయూ, ప్రధానోపాధ్యాయుల సంఘం, మండల విద్యాశాఖాధికారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా ఉప విద్యాశాఖాధికారి బాధ్యతలు కల్పించి న్యాయం చేయాలని కోరారు. హైకోర్టు ఆదేశాలను ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి. ఓంకార్ యాదవ్, హుస్సేన్, నారాయణ్, డాక్టర్ వి. కరుణానిధి మూర్తి, ఎన్.వి. కృష్ణారెడ్డి, కె.వి. రమణయ్య, పుల్లారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రమేష్, సుభాన్, వనపాల్గొన్నారు.

కంటి ఆరోగ్యంపై అవగాహనకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం

నంద్యాల క్రైమ్, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)

ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, చిన్నారులు, వృద్ధులు మరియు మధుమేహ బాధితుల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు అందించేందుకు లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో ఎల్ సి ఓ ఎల్ వీక్స్ ఆఫ్ సర్వీస్ "విజన్" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల మరియు లయన్స్ క్లబ్ అఫ్ నంద్యాల సేవ ప్రగతి సంయుక్త ఆధ్వర్యంలో శాంతిరామ్ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో అక్టోబర్ 8, 9 తేదీల్లో కంటి అవగాహన, కంటి పరీక్షల శిబిరం శరదా విద్య పీఠంలో నిర్వహిస్తున్నారు.ఈ శిబిరంలో చిన్నారులకు దృష్టి పరీక్షలు, కంటి చూపు సమస్యల గుర్తింపు వంటి సేవలు అందించనున్నారు. అవసరమైన వారికి కంటి సంరక్షణపై నిపుణుల సలహాలు కూడా అందిస్తారు. "కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రారంభ



దశలోనే గుర్తించి సరైన వైద్యం పొందడం ద్వారా చూపును కాపాడుకోవచ్చు" అని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. "ఆరోగ్యకరమైన కళ్లు మెరుగైన చూపు ఉజ్వల భవిష్యత్తు" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ సేవా స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సురేష్,రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్,జోన్ చైర్మన్ నాగరాజు,క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్. గెలివి సహదేవుడు,వేణు మాధవ్, సేవ ప్రగతి సీనియర్ సభ్యులు పెసల శ్రీకాంత్, శాంతిరామ్ వెద్యులు డాక్టర్. తౌహీదా,డాక్టర్. ఆదిత్య నరేంద్ర,టెక్నీషియన్ కార్తీక్,సుజిత్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

తొలగించిన ఓటర్ల జాబితాలో ప్రతి పేరును క్షేత్రస్థాయిలో పునఃపరిశీలించాలి

అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదు

పారపాటున తొలగించిన అర్హులైన ఓటర్లకు ఫారం-6 నమోదులో సహకరించాలి

సర్-2026 ఓటర్ల జాబితా పునఃధృవీకరణను పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, అక్టోబరు 08 (రిపబ్లిక్ న్యూస్)
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్)-2026లో భాగంగా తొలగించిన ఓటర్ల వివరాలను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి క్షుణ్ణంగా పునఃపరిశీలించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, అనర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో లేకుండా పారదర్శకంగా, తప్పులు లేని జాబితాను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

కలెక్టర్ ప్రధాన ఆదేశాలు:

1)తొలగించిన 1,81,545 మంది ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పునఃధృవీకరించాలి.

2)మరణం, శాశ్వత వలస, ఆచూకీ లభించకపోవడం, బహుళ నమోదు తదితర కారణాలతో తొలగించిన ప్రతి పేరును నిశితంగా పరిశీలించాలి.

3)అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించబడినట్లు గుర్తిస్తే, వారికి ఫారం-6 సమర్పణలో సహకరించి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో తిరిగి నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

4)కొత్తగా 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలి.

5)ఓటర్ల జాబితా పునఃధృవీకరణలో ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా సహకరించేలా చర్యలు చేపట్టాలి.

1,81,545 మంది ఓటర్ల వివరాలపై పునఃపరిశీలన

భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన "అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు నమోదు కావాలి.. అనర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా ఓటర్ల జాబితాలో ఉండకూడదు" అనే లక్ష్యానికి అనుగుణంగా సర్-2026 గణన దశలో 2026 జూన్ 15 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మరణం, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం, ఆచూకీ లభించకపోవడం, ఒకటికంటే ఎక్కువ చోట్ల పేర్లు నమోదై ఉండటం తదితర కారణాలతో 1,79,506 మంది ఓటర్లు కేటాయించిన చిరునామాల్లో అందుబాటులో లేనట్లు గుర్తించారు. గణన ప్రక్రియ అనంతరం 2026 జూలై 31న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 12,25,937 మంది ఓటర్లు ఉన్నారు. అనంతరం నోటీసుల ప్రక్రియలో భాగంగా అక్టోబరు 6 నాటికి మరో 2,039 మంది ఓటర్లు అనర్హులుగా గుర్తించబడ్డారు. ఈ నేపథ్యంలో మొత్తం 1,81,545 మంది ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

పునఃధృవీకరణలో భాగంగా పొరపాటున ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన అర్హులైన వ్యక్తులకు ఫారం-6 సమర్పించేందుకు సహాయం అందిస్తారు. సంబంధిత వివరాలను పరిశీలించి, నిబంధనల మేరకు నిరంతర నవీకరణప్రక్రియలో వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్-2026లో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబరు 16, 2026న ప్రచురించనున్నారు. తుది జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1 తేదీలను ఓటరు నమోదుకు అర్హత తేదీలుగా పరిగణిస్తారు. 2027 జనవరి 1 అర్హత తేదీగా వార్షిక సంక్షిప్త సవరణ ప్రక్రియ కూడా నిర్వహించబడుతుంది. ఓటర్ల జాబితా పునఃధృవీకరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

నిబంధనల మేరకు పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ

19 దుకాణాలకు దరఖాస్తులు.. 16 దుకాణాలకు లాటరీ ద్వారా కేటాయింపు





నంద్యాల బ్యూరో, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్) నంద్యాల జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించి గురువారం నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో లాటరీ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా కేటాయింపునకు నోటిఫై చేసిన 27 మద్యం దుకాణాలకు గాను 19 దుకాణాలకు మాత్రమే దరఖాస్తులు అందగా, నిబంధనల ప్రకారం లాటరీ నిర్వహణకు అర్హత సాధించిన 16 దుకాణాలను దరఖాస్తుదారులకు కేటాయించారు. జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ పర్యవేక్షణలో, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంతరావు సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. నిర్దేశిత నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా లాటరీ ద్వారా అర్హులైన దరఖాస్తుదారులను ఎంపిక చేసి దుకాణాల కేటాయింపు చేపట్టారు. జిల్లాలో మొత్తం 26 జనరల్ కేటగిరీ మద్యం దుకాణాలతో పాటు గీత కులాలకు కేటాయించిన ఒక దుకాణం కలిపి మొత్తం 27 దుకాణాలకు టెండర్లు ఆహ్వానించారు. వీటిలో 19 దుకాణాలకు దరఖాస్తులు అందగా, మిగిలిన ఏడు దుకాణాలకు ఎలాంటి దరఖాస్తులు అందలేదు. నిబంధనల ప్రకారం నాలుగు లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు అందిన దుకాణాలకు మాత్రమే లాటరీ నిర్వహించగా, ఈ విధానంలో మొత్తం 16 దుకాణాలను కేటాయించారు. బనగానిపల్లెలోని రెండు దుకాణాలకు ఒక్కో దుకాణానికి ఇద్దరు చొప్పున, కోవెలకుంట్లలోని ఒక దుకాణానికి ఒక్క దరఖాస్తు మాత్రమే అందింది. నిర్దేశిత కనీస సంఖ్యలో దరఖాస్తులు లేకపోవడంతో ఈ మూడు దుకాణాలకు లాటరీ నిర్వహించలేదు. ఈ దుకాణాలకు సంబంధించి తదుపరి చర్యలను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు చేపట్టనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష





నంద్యాల బ్యూరో, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)
స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సమయానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేసి, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని ఆరు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 212 ఎన్నికల వార్డులు, 511 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి భవనాల స్థితిగతులు, తాగునీరు, విద్యుత్, వెలుతురు, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర కనీస సౌకర్యాలను నిర్ధారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల అనుభవాలు, స్థానిక పరిస్థితులు, శాంతిభద్రతలను పరిగణనలోకి తీసుకుని పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ కేంద్రాలను త్వరగా ఖరారు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన ప్రింటర్లను గుర్తించి, పోలింగ్ సిబ్బంది వివరాలను సేకరించి సమగ్ర డేటాబేస్ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపునకు అనువైన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగానే గుర్తించాలన్నారు. బ్యాలెట్ పేపర్ల నంబరింగ్, సీలింగ్, స్పష్టిక్ ముద్ర వినియోగం తదితర అంశాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా అవసరమైన ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్సుల లభ్యత, సిబ్బంది సమీకరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాలు ముందస్తు సన్నాహాలను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని, పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటు హక్కు వినియోగం, ఎన్నికల విధానాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో యువ ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని చేరవేయడంతో పాటు జిల్లా స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్ల ద్వారా అందించే సేవలపై ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు నియమితులైన ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలని ఆదేశించారు.

మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి

నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా సిటిసిలు

రూ.3.31కోట్లతో 36 కేంద్రాలకు 216 అధునాతన కంప్యూటర్లతో శిక్షణ


మైనారిటీ యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి, అక్టోబరు 08 (రిపబ్లిక్ న్యూస్) :రాష్ట్రం లో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.గురువారం మంగళగిరి లోని ఉర్దూ అకాడమీ కార్యాలయం లో చైర్మన్ ఫారూక్ షుబ్లీ అధ్యక్షతన రూ.3.31 కోట్లతో 216 కంప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్ లు కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ల(సిటీసిలు) కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి గా మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై మాట్లాడారు. రాష్ట్రం లోని ఉర్దూ కంప్యూటర్ శిక్షణా కేంద్రాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసి, యువతకు మెరుగైన కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ కు శ్రీకారం చుట్టిందన్నారు. శిక్షణ కేంద్రాలకు కంప్యూటర్లు పంపిణీ లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ చేపట్టిన కార్యాచరణను మంత్రి అభినందించారు.కర్నూలు, నంద్యాల, మంగళగిరి, విశాఖపట్నం, గుంటూరు మరియు మదనపల్లె సిటీసి లను ప్రత్యేకంగా మోడల్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ఉర్దూ సిటిసిల ఆధునీకరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్య,ఉపాధి అవకాశాల విస్తరణకు, ఉర్దూ భాష అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను మైనారిటీ యువత అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , సభ్యుడు మహమ్మద్ అక్రమ్, వక్ఫ్ బోర్డు సీఈఓ అబ్దుల్ ఖాదర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ నిజాముద్దీన్, దూదేకుల, నూర్భాష ఫెడరేషన్ డైరెక్టర్ గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణి వారోత్సవాలు2026లో భాగంగా అటవీ అంచు గ్రామాల్లో విస్తృత అవగాహన, కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యక్రమాలు





నంద్యాల, క్రైమ్ అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)
72వ వన్యప్రాణి వారోత్సవాలు2026లో భాగంగా అటవీ మరియు వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు నంద్యాల అటవీ డివిజన్ పరిధిలో విస్తృత స్థాయిలో ఏరియా డామినేషన్ ఎక్సర్‌సైజ్‌తో పాటు వన్యప్రాణి అవగాహన, కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.నంద్యాల డీడీపీటీ డా. సి. చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన అటవీ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని అటవీ అంచు గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమం కింద చెలమ రేంజ్‌లోని గాజులపల్లి, బసవాపురం; నంద్యాల రేంజ్‌లోని మహానంది, తిమ్మాపురం, కడమల కాలవ; బండి ఆత్మకూరు రేంజ్‌లోని జి.సి.పాలెం, నారాయణపురం గ్రామాల్లో ప్రజలకు అటవీ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు గ్రామస్థులతో సమావేశమై అటవీ సంపద పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, వన్యప్రాణి నేరాల నివారణ, సహజ ఆవాసాల రక్షణ, అక్రమ వేట,ఇతర వన్యప్రాణి నేరాలను అరికట్టడం, మానవవన్యప్రాణి సహజీవనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ అంచు గ్రామాల ప్రజల సహకారం, భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు వివరించారు. అడవులు మరియు వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను పరిరక్షించవచ్చని తెలిపారు. వన్యప్రాణులకు సంబంధించిన అక్రమ వేట, అక్రమ రవాణా లేదా ఇతర నేర కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రజలు సహకరించాలని, అటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసినప్పుడు వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నంద్యాల డీడీపీటీ డా. సి. చైతన్య కుమార్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అటవీ అంచు గ్రామాల ప్రజల్లో వన్యప్రాణి సంరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు, అటవీ రక్షణలో స్థానిక సమాజం భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టారు. అటవీ సంరక్షణను కేవలం అటవీ ప్రాంతాలకే పరిమితం చేయకుండా, అటవీ అంచు గ్రామాల ప్రజలను భాగస్వాములుగా చేసుకుని "ప్రజల భాగస్వామ్యంతో అటవీవన్యప్రాణి సంరక్షణ" దిశగా అటవీ శాఖ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అటవీ డివిజన్‌కు చెందిన సంబంధిత రేంజ్ అధికారులు, అటవీ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ రహిత భారతదేశాన్ని సాధించడమే ప్రభుత్వాల లక్ష్యం.

..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



కర్నూలు, అక్టోబరు 08 (రిపబ్లిక్ న్యూస్) : 2030 నాటికి టీబీ రహిత భారతదేశాన్ని సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, అందులో భాగంగానే వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా వర్చువల్ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత కార్యక్రమాన్ని కలెక్టర్ వీక్షించారు. అనంతరం టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా టీబీ బాధితులకు పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే టీబీ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.. టీబీ నిర్మూలనలో యువతను భాగస్వాములను చేయడంతో పాటు, బ్లాక్ స్థాయిలో ఎన్సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. టీబీ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా పూర్తిచేయడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. టీబీ చికిత్స పొందుతున్న బాధితుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 1200 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గ్రీన్ కో సంస్థ కర్నూలు జిల్లాలో 455 మంది పేద క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఐదుగురు టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశారన్నారు.కార్యక్రమంలో డి ఎమ్ హెచ్ ఓ డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా.భాస్కర్, జిల్లా యువజన అధికారి ఐజయ్య, పల్మనాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.వేణుగోపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లికార్జున రెడ్డి, ఎన్సిసి నోడల్ అధికారులు, ఎన్సిసి క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

జూటూరు, పాములపాడు గ్రామాలలో తడిపొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించిన ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్

పాములపాడు అక్టోబర్-8 రిపబ్లిక్ న్యూస్:- పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో గౌరవ ఎంపీడీఓ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, బిన్ బ్యాగ్ విధానం, "దసరా ధమాకా ఆఫర్", అలాగే చెత్త సేకరణకు సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జూటూరు గ్రామంలోని, ఎస్ డబ్ల్యూపిసి షెడ్‌ను ఎంపీడీఓ ఎన్.చంద్రశేఖర్ సందర్శించి అక్కడ జరుగుతున్న వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యర్థాలను సక్రమంగా వినియోగించి నాణ్యమైన వర్మీ కంపోస్ట్ తయారు చేయడం ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చే విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు.



దసరా ధమాకా ఆఫర్

దసరా ధమాకాలో భాగంగా ఇంటి నుంచి 10 కిలోల కంటే ఎక్కువ పొడి చెత్తను అందించిన వారు కూపన్ తీసుకుని లక్కీ డిప్‌లో పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది. లక్కీ డిప్‌లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందించబడతాయని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పొడి చెత్తను సేకరణ వాహనాలకు అందించాలని అధికారులు సూచించారు.

పాములపాడు ఐకేపీ భవనంలో అవగాహన సదస్సు

అనంతరం పాములపాడు గ్రామంలోని ఐకేపీ భవనంలో పొదుపు సంఘాల మహిళలకు తడి చెత్తపొడి చెత్తను వేరు చేయడం, బిన్ బ్యాగ్ సిస్టమ్, దసరా ధమాకా ఆఫర్, అలాగే చెత్త సేకరణపై ప్రభుత్వం నుంచి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించి, చెత్త సేకరణ కార్యక్రమానికి సహకరించాలని అధికారులు సూచించారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తడి చెత్త పొడి చెత్త వేరు చేద్దాం, బిన్ బ్యాగ్ విధానాన్ని పాటిద్దాం, చెత్తను సంపదగా మార్చుదాం,

మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం అని ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ తో పాటు డిప్యూటీ ఎంపీడీఓ తిరుపాలు, ఈవో పిఓఆర్డి సులోచన, ఐకేపీ అధికారులు ఏ.ఉమామహేశ్వరి, పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, సలాం, ఆశ వర్కర్లు, పొదుపు సంఘాల మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో నాకాబంది



గుత్తి సెప్టెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)

రానున్న ఎన్నికల నేపథ్యంలో గుత్తి మండలంలోని పలు గ్రామాలు, గుత్తి పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు నాకాబంది నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.గుత్తి సీఐ రామారావు, ఎస్సైలు సురేష్, అమీర్‌ఖాన్, సిబ్బంది, స్పెషల్ ఫోర్స్ కలిసి తొండపాడు, జక్కలచెరువు గ్రామాలతో పాటు గుత్తి పట్టణంలోని ఎస్సీ కాలనీ, బండగేరి, కోట ప్రాంతం, బస్టాండ్ ఏరియాల్లో నాకాబంది నిర్వహించారు. అనుమానితుల ఇళ్లు, రౌడీషీటర్ల ఇళ్లను తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న రెండు మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.అనంతరం గ్రామసభలు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని పోలీసులు సూచించారు. గొడవలకు ప్రోత్సహించినా, వాటిలో పాల్గొన్నా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కరకంబాడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా 'నషా ముక్త్ భారత్' మొక్కలు నాటే కార్యక్రమం

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహణ

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రేణిగుంట ఎస్సై శ్రీనివాసులు





రేణిగుంట అక్టోబర్ :8(రిపబ్లిక్ న్యూస్)భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, 'సేవా సంకల్ప్ అభియాన్' స్ఫూర్తితో, రేణిగుంట మండలంలోని కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్ భాస్కర్ ఆధ్వర్యంలోగురువారం రెండు విశిష్ట సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు (నషా ముక్త్ భారత్ అభియాన్) మరియు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పాఠశాల ఆవరణలో బృహత్ వృక్షారోపణ (మొక్కలు నాటే) కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు. "మాదకద్రవ్యాలు లేని నవసమాజం పచ్చదనంతో కూడిన ఆరోగ్యకర భవిత" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.ఐ. శ్రీనివాసులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలు, చట్టపరమైన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని సూచించారు. అనంతరం అతిథులందరూ కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల కమిటీ చైర్మన్ భాస్కర్ గారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులను (హెచ్.ఎం) నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ & జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి. బాలాజీ, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి తేజోవతి, మండల అధ్యక్షులు ప్రేమ్ రెడ్డి,దీపక్,జిల్లా నాయకులు యతీంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ మెంబర్ జయకుమారి, మండల ఉపాధ్యక్షులు హరీష్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్, శ్రావణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ హాస్పిటల్‌లో ఉచిత కంటి, బీపీ పరీక్షలు



పామిడి, అక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్)

ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని పామిడిలోని లక్ష్మీ హాస్పిటల్‌లో గురువారం ఉచిత కంటి, రక్తపోటు (బీపీ) పరీక్షల శిబిరం నిర్వహించారు. జోనల్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, జిల్లా చైర్మన్ లయన్ పి.ఎస్. జయరామారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పట్రా శ్రీనివాసులు, ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ అంజినాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా దృష్టి లోపాలను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. అనంతరం డాక్టర్ అంజినాయక్ ఆధ్వర్యంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై ఉచితంగా కంటి, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. హాస్పిటల్ యాజమాన్యం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సిబ్బంది అవసరమైన సేవలు అందించారు.

11వ వార్డులో రూ.11 లక్షలతో సీసీ రోడ్లకు భూమిపూజ



గుత్తి అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)పట్టణంలోని 11వ వార్డులో రూ.11 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, గుత్తిపామిడి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్, గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు రవితేజ నారాయణస్వామి, మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య,దిల్కా సీనా, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, పవన్ కుమార్ యాదవ్, బాల, రవిచంద్ర, సోమశేఖర్,కిట్ట యాదవ్, రసూల్,రఘు, రమేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం అనాథాశ్రమానికి రూ.12 వేల సాయం

గుత్తి, అక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్)



తండ్రి జ్ఞాపకార్థం అనాథాశ్రమానికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గుత్తి పట్టణంలోని స్వీట్ సేవియర్స్ అనాథాశ్రమానికి గుత్తికి చెందిన ఏపీ ట్రాన్స్‌కో జూనియర్ అసిస్టెంట్ జి.హరికృష్ణ తన తండ్రి గోపాల్ జ్ఞాపకార్థం గురువారం రూ.12 వేల ఆర్థిక సాయం అందించారు.హరికృష్ణ కుటుంబ సభ్యులు గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం అనాథాశ్రమానికి తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా తండ్రి జ్ఞాపకార్థం అనాథాశ్రమానికి సాయం అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు అవసరమైన సహకారం అందించేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.కార్యక్రమంలో హరికృష్ణతో పాటు ఆయన సోదరులు జి.సునీల్, జి.అరవింద్, గోపాల్ అల్లుళ్లు కరటికొండ మాజీ సర్పంచి నరసింహులు, సి.వెంకటస్వామి, సి.రాజు, టీ.రాజు తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనాథాశ్రమానికి కుటుంబం అందిస్తున్న సహాయాన్ని నిర్వాహకులు అభినందించారు.

"చైల్డ్ హెల్ప్ లైన్ -1098" పై అవగాహన సదస్సు

కర్నూలుఅక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్)



కర్నూలు పట్టణం నందు స్థానిక 2వ పటాలంలో ఉన్న శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగర పాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ ఆధ్వర్యంలో ' నషా ముక్త్ భారత్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ -1098" పై అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ -1098 ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుంకన్న మాట్లాడుతూ బాల్య వివాహ చట్టం -2006 గురించి తెలియజేస్తూ ముఖ్యంగా 18 సం,, లోపు వివాహాలు చేయటం వల్ల శారీరక, మానసిక సమస్యలు వస్తాయి అని ముఖ్యంగా ఈ బాల్య వివాహాల వలన చిన్న వయస్సులో బాలికలు గర్భవతులు అయ్యి కాన్పు సమయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే పుట్టబోయే పిల్లలు కూడా తక్కువ బరువుతో పాటు మానసిక లోపంతో జన్మించటం జరుగుతుంది. అదేవిధంగా మాతృ మరణాలతో పాటు శిశు మరణాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు.కర్నూలును బాల్య వివాహాలు లేని జిల్లా గా మరియు బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలని అలాగే బాలబాలికలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వారి హక్కులకు ఎక్కడ ముప్పు వాటిల్లినా 0 -18 సంవత్సరాల మధ్య వయసున్న ఇటువంటి బాలబాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 112 కు తక్షణం ఫోన్ చేసి సమాచారం అందిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 టీమ్ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారిని రక్షించి వారికి అందాల్సినటువంటి హక్కులను అన్ని అందేలా అన్ని శాఖల సహకారంతో వారి రక్షణ సంకల్పించే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్ రీచ్ వర్కర్లు రంగమ్మ మరియు శ్వేత కీర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్నేహితులు లేదా ఇతరుల ఒత్తిడికి లోనై వాటిని ఉపయోగించవద్దని సూచించారు."మత్తుకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సూపర్వైజర్ భాస్కర్ మరియు స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు .

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించం.

నంద్యాల అక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్) నంద్యాల తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె 23వ రోజుకు చేరింది. జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే జీవోల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఎనిమిదేళ్లుగా వేతనంలో ఒక్క రూపాయి కూడా పెంచలేదని, రూ.10,500 వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందన్నారు. తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, నామినీల నియామకం, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 402 జీవోను సడలించి అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్, వాచ్‌మెన్ పోస్టులను వీఆర్ఏలకు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు.సమ్మెలో గౌరవ అధ్యక్షుడు బూరిగలు, మండల అధ్యక్షుడు అక్తర్ బాషా, నగేష్, శేఖర్, కుమార్, రాజు, మనోహర్, జయకృష్ణ, ఫారూక్, నిర్మల, భాగ్యలక్ష్మి, మౌలాలమ్మ, వెంకటలక్ష్మి, హుస్సేన్‌బి, సుభాషిణి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

వీల్‌చైర్ లు పేద "రోగులకు పెద్ద ఊరట"

డిస్కవర్ అనంతపురం" ఆధ్వర్యంలో " శ్రీకారం"
25 వీల్‌చైర్లు అందించిన "చదువుల అమ్మమ్మ"
ఏజీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఏ.జీ. ప్రమీలమ్మ

అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 08.(రిపబ్లిక్ న్యూస్)
ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే పేదలు, వృద్ధులు, నడవలేని రోగులకు ఇక మరింత అండ లభించనుంది. అవసరమైన సమయంలో వీల్‌చైర్ అందుబాటులో ఉండేలా "డిస్కవర్ అనంతపురం" ఆధ్వర్యంలో "గిఫ్ట్ ఏ వీల్‌చైర్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో "వీల్‌చైర్ బ్యాంక్" ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండ్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ హేమలత, ఆలంబన జనార్ధన్ సమక్షంలో వీల్ చైర్లను అందజేశారు. ఆసుపత్రులకు వచ్చే వారిలో వృద్ధులు, ప్రమాదాల్లో గాయపడిన వారు, అనారోగ్యంతో నడవలేని వారు వీల్‌చైర్ కోసం ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి ఆసుపత్రిలోనే వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల భాగస్వామ్యంతో వీల్‌చైర్ బ్యాంక్‌ను మరింత విస్తరించేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు.



ఈ కార్యక్రమానికి తొలి అడుగుగా ఏజీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఏ.జీ. ప్రమీలమ్మ 25 వీల్‌చైర్లను విరాళంగా అందించారు. ఎనభై ఏళ్ల వయసులోనూ సామాజిక సేవలో చురుగ్గా పాల్గొంటున్న ఆమెను ప్రజలు "చదువుల అమ్మమ్మ" గా పిలుచుకుంటారు. గత 14 ఏళ్లుగా అనంతపురం నగరంతో పాటు 21 కి పైగా గ్రామాల్లో విద్య, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా వాటి పరిష్కారంలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు అవసరమైన వీల్‌చైర్లు,



స్ట్రెచర్లు, ఇతర అత్యవసర సహాయక పరికరాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఒక వీల్‌చైర్ రోగికి కేవలం కదలికను మాత్రమే ఇవ్వదని, కష్ట సమయంలో ఓ చేయూతగా నిలుస్తుందని పేర్కొన్నారు. చికిత్స పొందుతున్న పేదలకు ప్రజల సహకారంతో మరింత మెరుగైన సహాయం అందించాలన్నదే "గిఫ్ట్ ఏ వీల్‌చైర్" కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. 25 వీల్‌చైర్లతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మరింత విస్తరించి, అవసరమైన ప్రతి పేద రోగికి సకాలంలో సహాయం అందేలా "వీల్‌చైర్ బ్యాంక్" బలోపేతం కావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 08.(రిపబ్లిక్ న్యూస్):
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిధులు వసూలు చేస్తున్న ప్రభుత్వం.. వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు.

ప్రకటనలకే పరిమితం.. వేలాది మంది కార్మికు నష్టం
ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ కార్మికుల నుంచి సంక్షేమ నిధులకు చందాలు వసూలు చేస్తూ, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవకపోవడం అన్యాయమన్నారు. గతంలో అమలైన సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించకుండా ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కావడంతో వేలాది మంది కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమం కోసం



సేకరించిన నిధులను కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు.నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగుతున్నా కార్మికుల రక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని, అంగవైకల్యానికి గురైన వారికి తగిన పరిహారం చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 1,214 మెమోలకు సంబంధించిన క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ప్రమాద బీమా పథకాలను ఏపీలోనూ అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న ప్రమాద బీమా మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని కోరారు.

ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి
కొత్త కార్మికుల నమోదు, పాత కార్మికుల రెన్యువల్స్‌ను ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ కొనసాగించాలని అన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లను వెల్ఫేర్ బోర్డు ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతో పాటు వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికులను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాగేంద్రకుమార్ హెచ్చరించారు.ధర్నా అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి మలోబులకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సీఐటీయూ నగర కార్యదర్శి ముత్తుజ, శ్రీనివాసులు, పరమేశ్వర్, బంగారు నాగరాజు, నాగలక్ష్మి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

లా సెట్ సీట్ల కేటాయింపుల్లో అవకతవకలు

అర్హులకు తీవ్ర అన్యాయం : ఐలు - హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

అనంతపురం క్రైమ్, అక్టోబర్ 08.(రిపబ్లిక్ న్యూస్):
ఏపీ లా సెట్ సీట్ల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆరోపించింది. అర్హులైన అభ్యర్థులకు అన్యాయం చేసేలా సీట్ల కేటాయింపు ప్రక్రియ సాగిందని విమర్శించింది. దీనిపై హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరమాసప్ప, సతీష్ మాట్లాడారు.

సీట్ల కేటాయింపు దశలో గందరగోళం నెలకొంది
రాష్ట్రంలో న్యాయ విద్య అభ్యసించేందుకు గత మేలో 25 వేల మందికిపైగా అభ్యర్థులు లా సెట్ పరీక్షకు హాజరయ్యారని వారు తెలిపారు. వీరిలో 17 వేల మందికిపైగా ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. న్యాయ విద్యకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కౌన్సెలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని అభ్యర్థులు ఆశించారని పేర్కొన్నారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నుంచి వెబ్ ఆప్షన్ల వరకు ప్రక్రియ సజావుగా సాగినప్పటికీ.. సీట్ల కేటాయింపు దశలో గందరగోళం నెలకొందని ఐలు నేతలు ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన



అలాట్‌మెంట్‌లో తొలుత ఒక కాలేజీకి సీటు కేటాయించి, రెండు గంటల తర్వాత అదే అభ్యర్థికి మరో కాలేజీలో సీటు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈడబ్ల్యూఎస్‌తో పాటు ఇతర రిజర్వేషన్ కేటగిరీల్లోనూ ఇలాంటి పరిస్థితులు కనిపించాయని తెలిపారు. న్యాయవిద్య సీట్ల కేటాయింపులో అవకతవకలు జరుగుతున్న ఎందుకు స్పందించలేదు అర్థం కాని పరిస్థితి నెలకొంది. జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత నారా లోకేష్ వహిస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగానే మిగిలింది.


రిజర్వేషన్ కోటా ద్వారా ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు
తొలుత యూనివర్సిటీకి సీటు కేటాయించి, అనంతరం ప్రైవేట్ కాలేజీకి మార్చడం వల్ల అభ్యర్థులు అయోమయానికి గురయ్యారని పేర్కొన్నారు. తక్కువ ర్యాంకు సాధించిన కొందరికి రిజర్వేషన్ కోటా ద్వారా ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు రావడం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇదే సమయంలో పురుష అభ్యర్థులకు మహిళా కోటాలో సీట్లు కేటాయించినట్లు ఆరోపించారు. సీట్ల కేటాయింపులో జరిగిన తప్పిదాలకు హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తొలుత అర్హతల ఆధారంగా కేటాయించిన సీట్లనే పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.సీట్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఐలు నేతలు డిమాండ్ చేశారు. అర్హులైన విద్యార్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

నెరవేరిన సొంతింటి కల

ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందనతో ఏళ్ల నిరీక్షణకు తెర -మహిళకు టిడ్కో ఇంటి పత్రాలు

అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 08.(రిపబ్లిక్ న్యూస్):
సమస్య చెప్పుకున్న వారం రోజుల్లోనే పరిష్కారం లభించడంతో ఓ మహిళా కుటుంబం ఆనందం వెల్లివిరిసింది.ఏళ్ల తరబడి ఎదురుచూసిన సొంతింటి కల ఒక్కసారిగా నెరవేరితే ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని రాయల్‌నగర్‌లో ఓ మహిళకు అలాంటి అనుభవమే ఎదురైంది. టిడ్కో ఇంటి కోసం డబ్బులు చెల్లించినా ఇల్లు దక్కక ఇబ్బందులు పడుతున్న లక్ష్మి సమస్యను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా.. వారం రోజుల్లోనే అధికారులు ఇంటి పత్రాలను అందజేశారు.

టిడ్కో నివాసాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ
అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయతీ పరిధిలోని రాయల్‌నగర్‌లో ఈ నెల 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిసిన లక్ష్మి.. తమ కుటుంబ పరిస్థితిని వివరించారు. గత 14 ఏళ్లుగా రాయల్‌నగర్‌లో నివాసం ఉంటున్నామని, టిడ్కో ఇంటి కోసం ప్రభుత్వం నిర్దేశించిన మొత్తాన్ని గతంలోనే చెల్లించామని తెలిపారు. అయినా ఇప్పటివరకు ఇల్లు



చూపించలేదని, డబ్బులు చెల్లించినట్లు అధికారిక పత్రాలు కూడా తమ వద్ద లేవని ఆవేదన వ్యక్తం చేశారు.
మహిళ చెప్పిన సమస్యను విన్న ఎమ్మెల్యే అక్కడికక్కడే స్పందించారు. ఎంపీడీఓ, హౌసింగ్ అధికారులతో మాట్లాడి లబ్ధిదారురాలి వివరాలు, రికార్డులను పరిశీలించాలని, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి సంబంధిత రికార్డులు, దరఖాస్తును పరిశీలించారు.ఎమ్మెల్యే ఆదేశాల తర్వాత అధికార యంత్రాంగం కదిలింది. ప్రక్రియను వేగవంతం చేసి కేవలం వారం రోజుల్లోనే లక్ష్మికి టిడ్కో నివాసాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించడమే లక్ష్యం
గురువారం అధికారులు స్వయంగా లబ్ధిదారురాలికి ఇంటికి సంబంధించిన అధికారిక పత్రాలను అందజేశారు.ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్య.. ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన కొద్దిరోజుల్లోనే కొలిక్కి రావడంతో లక్ష్మి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను విని అధికారులను వెంటనే స్పందించేలా చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
ప్రజా సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాయల్‌నగర్ ఘటనలోనూ అదే తరహాలో స్పందించి.. ఏళ్ల నిరీక్షణకు వారం రోజుల్లోనే తెరదించారని చెప్పారు.

నూతన డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే

గుంతకల్ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసరావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బండి లక్ష్మీదేవి, రంగా, యాళ్లప్ప తదితరులు పాల్గొన్నారు.



ఆరు మండలాల తహసీల్దార్లతో మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ అక్టోబర్ 8 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఆళ్లగడ్డ తాలూకాకు చెందిన 6 మండలాలకు సంబంధించిన తహసీల్దార్ లతో ఈరోజు మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు లేక పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే రేపటి నుంచి ఇంటి స్థలంలేనివారు ఎవరైనాఇంటి స్థలాలకు అప్లై చేసుకోవాలని ప్రతి తహసీల్దార్ కార్యాలయం లోప్రజల నుండి ఇంటి స్థలం దరకాస్తులు స్వీకరించాలని ఆదేశించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఎవరైతే నిజమైన లబ్దిదారులు ఉంటారో వారికి ఖచ్చితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది.

సిగమాల గంగయ్య 23వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అద్భుత అన్నదానం.

రైల్వే కోడూరు అక్టోబర్ 8 రిపబ్లిక్ న్యూస్.
ఓబులవారిపల్లి మండలం నూకనపల్లె గ్రామస్తులు కీర్తిశేషులు సిగమాల గంగయ్య 23వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు సినిమాల వెంకటసుబ్బయ్య మనవడు ఫిరోజ్ మనవరాలు గౌరీ ప్రసన్న చేతులు మీదుగా మరియు కుమారులు– కోడళ్ళు కూతుర్లు కుమార్తెలు – అల్లుళ్లు మనవాళు – మనవరాళ్లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అనాదలు,వృద్ధులు, మహిళలు, పిల్లలకు మూడు పూటలా సిగమాల వారి కుటుంబ సభ్యులు మరియు వారి వియ్యంకుల వారి కుటుంబ సభ్యులు అద్భుతమైన ప్రత్యేక అన్నసంతర్పణం జరిపించారు, కీర్తిశేషులు సిగ్గపలకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి నిరుపేదలందరికీ ఆకలి తీర్చారు, సిగమాల వారి కుటుంబ సభ్యులు కు వారి వియ్యంకుల కుటుంబ సభ్యులకు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు,కీర్తిశేషులు శిఖమాల గంగయ్య కి ప్రత్యేకంగా 23వ వర్ధంతికి పూలమాలవేసి నివాళులు తెలిపారు,



కొత్త ఓటు కోసం భారీగా దరఖాస్తులు..

4.88 లక్షల అప్లికేషన్లు నమోదు
ఫామ్-6 దరఖాస్తులు అందజేత
ఫారం-7 దరఖాస్తు గణాంకాలు వెల్లడి
వంబర్ 9న వెలువడే తుది జాబితా
ఓటర్ల సంఖ్యపై రానున్న స్పష్టత

హైదరాబాద్, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కొత్త ఓటు కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 4,88,417 ఫామ్-6 దరఖాస్తులు అందినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నుంచి 6,270 ఫామ్-6ూా దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు, చిరునామా సవరణలు వంటి అంశాల కోసం 5,04,782 ఫామ్-8 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనల కోసం ఫామ్-7లు కూడా వేల సంఖ్యలో వచ్చాయి.ఫామ్-7 ద్వారా ఇప్పటికే ఉన్న ఓటరు పేరును తొలగించాలన్న అభ్యంతరాలు, తొలగింపు అభ్యర్థనను దాఖలు చేయవచ్చు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా దాఖలైన క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7వ తేదీతో ముగిసింది. వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించి నవంబర్ 5వ తేదీ వరకు పరిష్కరించనున్నారు. ఆ తర్వాత నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన ఈ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే కొత్త ఓటు నమోదు కోసం అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లా నుంచి వచ్చినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో 1,93,135 ఫామ్-6 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 29,226 దరఖాస్తులు ఇప్పటికే ఆమోదం పొందినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ జిల్లా నుంచి 4,127 మంది ఎన్ఆర్ఐలు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా, ఇతర వివరాల మార్పు కోసం 1,44,495 ఫామ్-8 దరఖాస్తులు అందాయి. ఓటర్ల తొలగింపు అంశంలో హైదరాబాద్ జిల్లా కూడా చర్చనీయాంశంగా మారింది. ఫామ్-7ల దాఖలాపై హైదరాబాద్ నగరంలో రాజకీయ వివాదం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇటీవల బల్క్‌గా సమర్పించిన ప్రీ-ఫిల్డ్ ఫామ్-7ల వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఎన్నికల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఓటర్ల జాబితాలో ఓటర్ల సంఖ్య గణనీయంగా మారే అవకాశం ఉందని తాజా రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇప్పటికే కోట్లాది మంది ఓటర్ల వివరాలను పరిశీలించి తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ప్రక్రియ కొనసాగిస్తున్నారు. నవంబర్ 9వ తేదీన వెలువడే తుది జాబితాతో రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యపై స్పష్టత రానుంది. కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ వివరాల్లో మార్పులు కోరినవారు తుది జాబితా ప్రచురణ తర్వాత.. తమ పేరు, వివరాలు ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవడం కీలకమని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొంటున్నారు. ఇటీవల హైదరాబాద్ జిల్లాలో ఓటు తొలగింపు కోసం అందించే? ఫారం-7ల బోగస్? పత్రాల కట్టలు లభ్యమవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే ఇవాళ రాష్ట్ర ఎన్నికల కార్యాలయం (ఎస్?ఈవో) రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫారం-7లపై స్పష్టతనిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల నుంచి 6,335 ఫారం-?7లు వచ్చినట్లు ఎస్?ఈవో ప్రకటించింది.

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు రెండో రోజు తరగతుల బహిష్కరించి ప్రభుత్వ,ఎమ్మెల్యే తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు





రాయికల్ మండలం అక్టోబర్,08 (రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు ప్రభుత్వ తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కనీస వసతులు కల్పించకుండా ఏళ్ల తరబడి రేకుల షెడ్డులోనే వైద్య విద్య కొనసాగిస్తున్నారంటూ మండిపడ్డ విద్యార్థులు.. వరుసగా రెండో రోజు తరగతులను బహిష్కరించి ఆందోళనకు దిగారు.

వైద్య కళాశాల ప్రారంభమై నాలుగేళ్లు గడుస్తున్నా.. క్లాసులు మాత్రం ఇప్పటికీ రేకుల షెడ్డులోనే నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల భవనాలు, రెండు వసతి గృహాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా.. పనుల్లో జాప్యం కారణంగా తమ ఇబ్బందులు తీరడం లేదని ఆరోపించారు. మరోవైపు హాస్టల్‌లో సరైన వసతులు లేకపోవడం, కళాశాలకు దూరంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. కనీసం భోజనం చేసేందుకు కూడా ప్రత్యేక వసతి లేక.. చదువుకునే అదే తరగతి గదుల్లో లంచ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం కళాశాలలో కొత్తగా చేరిన వారితో కలిపి సుమారు 750 మంది విద్యార్థులు చదువుతున్నారని.. ఇంతమంది వైద్య విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై విద్యార్థులు మండిపడ్డారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వైద్య విద్యార్థులు స్పష్టం చేశారు.

రాయికల్ పట్టణ తొమ్మిదో వార్డులో కండ్లపల్లి శ్రీనివాస్ రోడ్డును ఆక్రమించి ఇల్లు కడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ను కోరిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

రాయికల్ మండలం అక్టోబర్,08(రిపబ్లిక్ న్యూస్)



మునిసిపాలిటీ నుండి ఏర్పడిన నుండి అధికారుల అలసత్వం, పాలకుల ఆధిపత్యం లేక పట్టణములో రాబోవు తరం కొరకు రోడ్లు విశాలంగా ఉండాలని చూడటం లేదని జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించారు గతంలో గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు అధికారులైన పాలకులైన ముందుతరఓ కొరకు చూసి రోడ్డు వెడల్పు చేయడంలో కృతకృతులయ్యారు కానీ ఇప్పుడు ఉన్న ప్రజాప్రతినిదులు పాలకులు అధికారులు కుమ్మక్కై ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తీసుకోవడానికి డబ్బులు రాబట్టడంలో సపలి కృతులయ్యారు పట్టణం ఎలా ఉన్నా నాకు సంబంధం లేదనే విధంగా మునిసిపల్ పాలకవర్గం చూస్తుంది అందరు యువకులు వారు చేసే పని ఏలా ఉంటే ఇక ఆటవిక గ్రామంగా తయారవుతున్న రాయికల్ పట్టణం అని ఎంతోమంది విజ్ఞానులు కన్నా రాయికల్ పట్టణవాసులుగా ఉన్న ఇంగిత జ్ఞానం లేని ఆటవిక పాలకులుగా వెలుగొందుతున్న అధికారులపై పట్టు కోల్పోయిన నాయకులు, అధికారులు ఉన్నంత కాలం అభివృద్ధి అంటూ ఏమి జరిగే పరిస్థితి లేదు అని రాజమౌళి అన్నారు రాయికల్లో తొమ్మిదో వార్డులో నిర్మిస్తున్న కశీడ్ల పల్లి శ్రీనివాస్ ఏలాంటి షెట్ బ్యాక్ లేకుండా ఇంటి పరిధిని పెంచి రోడ్డు ను ఆక్రమించి అక్రమ నిర్మాణం చేస్తున్నారని పెద్ద వాహనంలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని రాజమౌళి, అడ్లగట్ల ప్రసాద్,లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ఇచ్చిన వినతిపత్రం లో కోరారు వెంటనే అక్కడ సెట్ బ్యాక్ చేయాలని, రాయికల్ పట్టణ పరిధిలో ఎలాంటి అక్రమ కట్టడాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారుం

జగిత్యాల మెడికల్ కాలేజీ లో రెండు రోజుల నుండి చేస్తున్న సమ్మె విద్యార్థుల సమ్మె విరమణ

డిసెంబర్ 15వ తేదీ నాటికి మెడికల్ కాలేజీ భవనం హాస్టల్ భవనాలు ప్లేగ్రౌండ్ మెస్ తదితర మౌలిక వసతుల నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



రాయికల్ మండలం అక్టోబర్,08 (రిపబ్లిక్ న్యూస్)

జగిత్యాల మెడికల్ కాలేజీ విద్యార్థులు వైద్యులు చేపట్టిన సమ్మెను గురువారం విరమించారని తెలిపారు. వైద్య విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర మంత్రులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఉన్నతాధికారులతో జరిగిన చర్చలు సానుకూలంగా సాగడంతో విద్యార్థులు సమ్మె విరమించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ నాటికి మెడికల్ కాలేజీ భవనం హాస్టల్ భవనాలు ప్లేగ్రౌండ్ మెస్ తదితర మౌలిక వసతుల నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వైద్య శాఖకు చెందిన అధికారులు విద్యార్థులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని చర్చించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ ద్వారా విద్యార్థులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై సంతృప్తి వ్యక్తం చేసిన మెడికల్ విద్యార్థులు, వైద్యులు సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. రేపటి నుంచి మెడికల్ కాలేజీలో తరగతులు వైద్యుల విధులు యథావిధిగా కొనసాగనున్నాయని తెలిపారు. నిర్మాణ పనులను నిర్దీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రతినిధులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. పనుల పురోగతిని వేగవంతం చేసేందుకు అవసరమైన అదనపు కార్మికులను సమీకరించి, రాబోయే రెండు నెలల్లో నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా వసతి క్రీడా భోజన తదితర మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజా గౌడ్, అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమాదేవి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుభాష్ కుమార్, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్య సత్యము,అహింస తత్వము ప్రతి శరీరంలో శ్రీమాత ఉందని దీని అర్థం చేసుకోవాలని పంచ ధ్యానేంద్రయాలున్నాయని- వక్త జక్క పద్మ

రాయికల్ మండలం
అక్టోబర్,08(రిపబ్లిక్ న్యూస్)



హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్లో జరిగిన ధ్యాన కేంద్ర మహాసభలు ఐదు రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చివరి రోజుగా వక్తలు జక్కా పద్మ మాట్లాడుతూ దివ్య సత్యము అహింస తత్వము ప్రతి శరీరంలో శ్రీమాత ఉందని దీని అర్థం చేసుకోవాలని పంచ ధ్యానేంద్రయాలున్నియని అందరూ ధ్యానం సాధన చేయాలని దివ్య శక్తి తరంగాలు ఉన్నాయని తెలిపింది

మురళి దర్ మాట్లాడుతూ జై గురుదేవ్ పరమ గురువులందరికీ కోటి వందనాలు భగవద్గీత అవశ్యకత అన్ని ధర్మాముల కంటే అహింసా ధర్మం చాలా ముఖ్యము రాయిగా బతుకుతున్న కానీ మనమంతా వజ్రం లాంటి వారము మానవులంతా వజ్రం లాంటి మనము వంద సంవత్సరాల మనము మనకు వారంటీ గ్యారెంటీ లేదా ఆలోచించాలని కోరాడు నువ్వు ఎవరికి అపకారం చేయవద్దు అందరికీ ఉపకారం చేయాలని మనుషులంతా సుఖానికి అలవాటు పడుతున్నారు దుఃఖం వస్తే మాత్రం తట్టుకునే శక్తి మనుషులకు ఉండడం లేదు కారణం మనము సుఖానికి అలవాటు పడుతున్నాము కాబట్టి దుఃఖ మోస్తే నాకెందుకు వస్తుందని బాధపడుతున్నారు అదే సుఖమస్తే హీరోగా ఫీల్ అవుతున్నారు సుఖము దుక్కము అన్ని చూడాలి ఆలోచించాలి మన మనుషులంతా ఒకటే అని భావించాలి అందరితోటి హృదయపూర్వకంగా ఉండాలి ప్రేమించు ధ్యానము చాలా ముఖ్యమని పిలుపునిచ్చారు

సామాజికవేత్త ఆధ్యాత్మిక వ్యక్తిగా దైవచింతన, దైవారాధకునిగా సనాత ధర్మ పరిరక్షకుడు

ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ చుక్క ఓ ముక్కకు ప్రాధాన్యత ఇవ్వవద్దని 80% మంది మాంసాహారం తింటున్నారని ఇది వద్దని మారాలని శాకారమే ముద్దని పోషక విలువలు చాలా ఉన్నాయని అలాగే ప్లాస్టిక్ గ్లాసులు ప్లేట్లు టీ కప్స్ సంబంధించిన దాంట్లో ఎలాంటి తినిబండారాలు తినకూడదని టీ కానీ భోజనం కానీ వాటర్ అయినా ప్లాస్టిక్ నిషేధించాలని కోరారు

నిర్మల్ జిల్లాలోని అడెలి పోచమ్మ దేవాలయంను సందర్శించిన మైతాపూర్ గ్రామస్తులు







రాయికల్ మండలం అక్టోబర్,08(రిపబ్లిక్ న్యూస్)

నిర్మల్ జిల్లాలో ని సారంగాపూర్ మండలంలోని అడెలి మహాపోచమ్మ తల్లి జాతర సందర్భంగా జగిత్యాల జిల్లాలో రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ నాయకులు కుటుంబ సభ్యుల తో కలిసి గురువారం రోజున దరిసించుకోని మొక్కులు చెల్లించారు. అడవి ప్రాంతంలో గల ఈ క్షేత్రంలో వెలిసిన అమ్మవారి భక్తుల పాలిట కొంగు బంగారం గా విరజిలుతోంది. తిథి ముహూర్తం లతో సంబంధం లేకుండా దసర దేవి శరనవ రాత్రి సందర్భంగా శనివారం రోజున జాతర ప్రారంభం చేసి ఆదివారం రోజున ముగుస్తుంది. అమ్మవారి ఆభరణాలను పవిత్రమైన గోదావరి నది లో శుభ్రం చేసే ఈ జాతర కార్యక్రమం రెండు రోజుల పాటు సాగుతుంది ఈ నేపధ్యంలో అడెలి మహపోచమ్మ ఆలయం నుండి అమ్మవారి ఆభరణాలు తో బయలుదేరి ఆదివారం ఉదయం బయలుదేరి న్యూ సాంగ్లి గ్రామంలో గోదావరి లో అమ్మవారి నగలను శుభ్రం చేసుకుని దిలావర్ పూర్ గ్రామంలో ప్రవేశం చేసి వారిని చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన ప్రజలు తండోపతండాలు గా రోడ్లకు ఇరువెఎపులా బారులుతీరి అమ్మ వారి ఆభరణాలకు స్వాగతం పలుకుతారు. ఈ జాతర సందర్భంగా అమ్మవారి ఆభరణాలను దేవాలయం అర్చకులు వెంట రాగా ఇరువది కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి జలాల తో అమ్మవారి ఆభరణాలను నగలను శుభ్రం చేసి తిరిగి దేవాలయం నకు ప్రయాణం అవుతారని చెప్పారు..ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాష్ట్ర నాయకులు గంప ఆనందం మంజుల మహితాపూర్ గ్రామ పంచాయతీ? వార్డు సభ్యులు బుస గంగా మల్లయ్య మల్లమ్మ అనుమల్ల రమ సత్యనారాయణ పాలడుగు లింగారెడ్డి శారద కొల్ల కృష్ణ రెడ్డి విజయ గన్నే సుధాకర్ స్వప్న పాలడుగు అనిల్ జ్యోతి పాలడుగు గంగారెడ్డి లక్ష్మీ కొయ్యడి జగపతి పద్మ దుంపల స్వామి రెడ్డి రజిత కర్నే గంగారెడ్డి లక్ష్మీ కలిసి నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి ఆలయం రాజా శ్యామల పిఠాం గండి రామన్న ఆలయం సాయిబాబా శివాలయం నంది దుర్గ ఆలయ లు దర్శించుకుని అక్కడి నుండి నేరుగా అడెలి పోచమ్మ దేవాలయం నకు వెళ్లి అక్కడ అందరు దర్శనము చేసుకుని అనంతరం వంట చేసుకుని అందరూ కలిసి బోజనము చేసిన తరువాత అక్కడ అందరూ కలిసి ఆటలు ఆడి పాటలు పాడి ఆనందమూగ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు

1.20కోట్ల వ్యయంతో తారు రోడ్డును ప్రారంభించిన చైర్మన్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్.







రైల్వే కోడూరు అక్టోబర్ 8 రిపబ్లిక్ న్యూస్.

చిట్వేలి మండలం నగిరిపాడు గ్రామానికి ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి సౌకర్యం లేక నిత్యం అవస్థలు పడుతున్న నగిరిపాడు గ్రామ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు సాకారమైంది, చిట్వేల్ కోడూరు ప్రధాన రహదారి నుంచి నగిరిపాడు గ్రామం వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గురువారం అధికారికంగా రోడ్డు ప్రారంభించి జాతికి అంకితం చేశారు, ఈ రోడ్డును 1.20 కోట్లవ్యయంతో నిర్మించడం జరిగినది అన్నారు,

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారుల పర్యవేక్షణలో, నాబార్డ్, ఆర్ ఐ డి ఎఫ్, ఎక్స్ ఎక్స్ ఎక్స్ నిధుల సహాయంతో తారు రోడ్డు నిర్మాణాన్ని అత్యంత నాణ్యతతో పూర్తి చేశారు పూర్తి చేయడం జరిగిందన్నారు, ఈ రోడ్డు పూర్తి కావడంతో అత్యవసర సేవలకు వాహనదారులకు రవాణా దారులకు సౌకర్యవంతంగా మారిందన్నారు,

గతంలో రహదారి సరిగ్గా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం పొందాలన్నా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా, రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు నూతనంగా తారు రోడ్డు అందుబాటులోకి రావడంతో రవాణా సౌకర్యం సులభతరమై, సమయం ఆదా అవ్వడమే కాకుండా గ్రామాభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, తమ కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డికి,నగిరిపాడు గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, కాకర్ల నాగార్జున, గుత్తి నరసింహ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు. అంతేకాకుండా అనంత రాజంపేట పంచాయతీ తూర్పు పల్లె ఎస్టి కాలనీ వరకు 1.16 కోట్ల వ్యయంతో అత్యంత నాణ్యత ప్రమాణాలతో రోడ్డును నిర్మించి సమాజానికి అంకితం చేసినట్లుఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో తెలుగుదేశం ప్రభుత్వం రోడ్డును నిర్మించి ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేర్చినందుకు నెరవేర్చినందుకు స్థానిక ప్రజలు స్థానిక ప్రజలు, ఎమ్మెల్యే శ్రీధర్ కి, కూడా చైర్మన్ రూపానందరెడ్డికి, తెలుగుదేశం పార్టీకి, కృతజ్ఞతలు తెలియజేశారు

కోర్టు పరిధిలో ఉన్న ఆక్రమణ భూములపై తనిఖీ చేపట్టిన రెవెన్యూ అధికారులు.

రైల్వే కోడూరు అక్టోబర్ 8 రిపబ్లిక్ న్యూస్,.



ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు క్రాస్‌రోడ్డు వద్ద బస్టాప్, ఆరోగ్య కేంద్రం కోసం గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్థలాల సమీపంలోని ఖాళీ భూములు, ఆక్రమణపై రెవెన్యూ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు, మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి, రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ భాష ఈ తనిఖీలు చేపట్టడం జరిగినది, ఈ ఆక్రమణలపై తీవ్ర అబియోగాలు రావడంతో మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు ఆదేశాలతో తనిఖీలు చేపట్టినట్లు ఏం ఆర్ ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు, ఆరోపణల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు.

ఆర్ఐ మల్లికార్జునరెడ్డి ఆర్. అండ్ బి ఏ ఈ దాదా బాషా, వీఆర్వో రాంబాబు, సర్వేయర్, తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలు, రహదారులు ఆక్రమణకు గురయ్యాయా లేదా అనే అంశంపై సంబంధిత వ్యక్తులను విచారించారు,

ఈ సందర్భంగా కొంతమంది వ్యక్తులు తమకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, ప్రస్తుతం భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉందని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం, అయితే భూమికి సంబంధించిన రికార్డులు, పట్టాలు, కోర్టు వ్యవహారాలను పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.


గతంలో బస్టాప్, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాకపోవడంతో ఆ పరిసరాల్లోని ఖాళీ స్థలాలపై వివాదం నెలకొన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజల అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడేలా పరిరక్షించాలని పలువురు గ్రామ పెద్దలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములపై ఎలాంటి ఆక్రమణలు ఉన్నా అధికారులు సమగ్రంగా పరిశీలించి, రెవెన్యూ రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

మళ్లీ వస్తున్న సేనాపతి..

'ఇండియన్ 3' వార్ మోడ్ ఆన్!



లోకనాయకుడు కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఇండియన్ 3' నుంచి మేకర్స్ ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నేడు ఈ సినిమాకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని చిత్ర వర్గాలు వెల్లడించాయి.నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకుంది. "సేనాపతి జీరో టాలరెన్స్‌తో తిరిగి వస్తున్నారు. 'ఇండియన్ 3' వార్ మోడ్‌లో పునరుజ్జీవనం" అనే క్యాప్షన్‌ను జోడించింది. దీంతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.వాస్తవానికి 'ఇండియన్ 2' చిత్రీకరణ సమయంలోనే మూడో భాగానికి సంబంధించిన కీలక సన్నివేశాలను కూడా చిత్రీకరించారు. సినిమా నిడివి చాలా ఎక్కువగా ఉండటంతో కథను రెండు భాగాలుగా విడుదల చేయాలని దర్శకుడు శంకర్, కమల్ హాసన్ నిర్ణయించుకున్నారు. 'ఇండియన్ 2' కంటే మూడో భాగంపైనే తనకు ఎక్కువ ఆసక్తి ఉందని కమల్ హాసన్ గతంలోనే స్పష్టం చేశారు.1996లో వచ్చిన 'ఇండియన్' సంచలన విజయం సాధించడంతో దానికి సీక్వెల్‌గా 'ఇండియన్ 2'ను 2017లో ప్రకటించారు. అయితే, ఈ సినిమా ప్రయాణం అనేక అడ్డంకులను ఎదుర్కొంది. సెట్స్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ముగ్గురు మరణించడం, ఆ తర్వాత కరోనా మహమ్మారి, దర్శక-నిర్మాతల మధ్య విభేదాల కారణంగా షూటింగ్ చాలాకాలం నిలిచిపోయింది. ఆ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు శంకర్, కమల్ తో పాటు లైకా ప్రొడక్షన్స్ ఆర్థిక సహాయం ప్రకటించింది.

అనంతరం రెడ్ జెయింట్ మూవీస్ రంగంలోకి దిగడంతో వివాదాలు పరిష్కారమై, చిత్రీకరణ తిరిగి ప్రారంభమైంది. ఎట్టకేలకు 'ఇండియన్ 2' పూర్తి చేశారు. ఆ సినిమా విడుదలైన రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'ఇండియన్ 3'కి సంబంధించిన తాజా పోస్టర్ రావడంతో ఫ్రాంచైజీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవినీతిపై సేనాపతి చేసే యుద్ధాన్ని మరోసారి తెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ సంస్కృతికి దర్పణం పట్టిన దర్శక మేధావికి గౌరవం

ప్రముఖ దర్శకుడు బి. నర్సింగరావుకు గౌరవ డాక్టరేట్

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న 'మా భూమి' ఫేమ్

తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారని నర్సింగరావుపై గవర్నర్ ప్రశంసలు

నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్యపై దృష్టి పెట్టాలని గవర్నర్ సూచన




ప్రముఖ సినీ దర్శకుడు, నటుడు, కవి బి. నర్సింగరావు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బుధవారం జూబ్లీహిల్స్‌లోని వర్సిటీ ప్రాంగణంలో వైభవంగా జరిగిన 27వ స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ పట్టాను స్వీకరించారు. తెలంగాణ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన 'మా భూమి' చిత్ర దర్శకుడిగా నర్సింగరావు సుప్రసిద్ధులు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని, సామాజిక వాస్తవికతను వెండితెరపై ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన్ననలు పొందిన విశిష్ట సృజనశీలిగా నర్సింగరావును కొనియాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్.. విద్యార్థులకు డిగ్రీ, పీజీ, ఎం.ఫిల్, పీహెచ్‌డీ పట్టాలతో పాటు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విధ్వంసక చర్యలకు కాకుండా, సమాజ శ్రేయస్సు మరియు పునర్నిర్మాణం కోసం వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత విద్యాసంస్థలు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్యపై మరింతగా దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు.

ఈ స్నాతకోత్సవంలో భాగంగా మొత్తం 23 మంది పరిశోధక విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు, ఒకరికి ఎం.ఫిల్ డిగ్రీని అందజేశారు. అలాగే, వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 38 మంది విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు.

ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్



ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన వ్యక్తిత్వ, ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటో, గొంతును వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, ముఖ్యంగా తప్పుడు వార్తలు, కృత్రిమ మేధ సాయంతో సృష్టించిన కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది.జస్టిస్ వికాస్ మహాజన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కంగనా రనౌత్ తరఫున న్యాయవాది సాకేత్ సిక్రీ వాదనలు వినిపిస్తూ, ఆమె ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉన్న పలు వెబ్ లింకులను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో కొన్ని యానిమేటెడ్ వీడియోలు, మీమ్స్ రూపంలో ఉన్నాయని, అవి వ్యంగ్య ధోరణిలో ఉన్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుత దశలో వాటిని తొలగించాలని తాము ఒత్తిడి చేయడం లేదని కంగనా తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. దావాకు సంబంధించిన నోటీసులు ముందే అందడంతో, కొందరు ప్రతివాదులు ఇప్పటికే అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించారని ఆయన న్యాయస్థానానికి వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కంగనా పిటిషన్‌పై ప్రతివాదులకు సమన్లు జారీ చేయడంతో పాటు మధ్యంతర ఉత్తర్వుల దరఖాస్తుపై నోటీసులు ఇచ్చింది. పిటిషన్ నుంచి కొందరు ప్రతివాదుల పేర్లను తొలగించిన నేపథ్యంలో, సవరించిన జాబితాను దాఖలు చేయాలని కంగనా న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 2027 ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది.

ఇటీవల కాలంలో ప్రముఖులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించడం పెరిగింది. గతంలో అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, రజనీకాంత్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటుల విషయంలో ఢిల్లీ హైకోర్టు సానుకూల ఉత్తర్వులు ఇచ్చింది. వారి పేరు, గొంతు, సంభాషణలను అనుమతి లేకుండా వాడరాదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో, తప్పుడు వార్తలు, ఏఐ-జనరేటెడ్ కంటెంట్ వంటి ఆధునిక సవాళ్లతో కంగనా దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది.



టైమ్ ట్రావెల్, పునర్జన్మ వంటి ఎలిమెంట్స్‌తో..

స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తొలి సినిమాను కేవలం డెబ్యూ మూవీగా కాకుండా.. నందమూరి అభిమానులకు గుర్తుండిపోయే సినిమాగా డైరెక్టర్ వశిష్ట స్క్రిప్ట్ ను సిద్ధం చేస్తున్నారట. బింబిసారతో సోషియో ఫాంటసీని తనదైన శైలిలో చూపించిన వశిష్ట.. ఇప్పుడు మోక్షజ్ఞ కోసం కూడా అదే జోనర్ ను ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి మాస్ ఎలిమెంట్స్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారట. మోక్షజ్ఞ బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా స్టోరీని డిజైన్ చేసి.. మొదట్లో సరదాగా ఉండే కుర్రాడిగా అతడి రోల్ చూపించనున్నట్లు సమాచారం. టైమ్ ట్రావెల్, పునర్జన్మ వంటి ఎలిమెంట్స్ కూడా స్టోరీలో కలిపినట్లు తెలుస్తోంది


చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల చిత్రంపై క్లారిటీ ఇచ్చిన నాని

ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని, మరింత సమయం పడుతుందని స్పష్టీకరణ



మెగాస్టార్ చిరంజీవి, 'ప్యారడైజ్' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ పై నీలినీడలు కమ్ముకున్నాయి. నేచురల్ స్టార్ నాని సమర్పకుడిగా, నిర్మాతగా వ్యవహరించనున్న ఈ చిత్రం ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఈ సినిమాకు మరికొంత సమయం పడుతుందని, దీనిపై ఇంకా ఎలాంటి తాజా చర్చలు జరగలేదని నాని స్వయంగా స్పష్టం చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ కోసం ఎదురుచూస్తున్న మెగా అభిమానులకు నిరాశే ఎదురైంది.ఇటీవల ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాని ఈ ప్రాజెక్ట్ ఆలస్యం కావడానికి గల కారణాలను వివరించారు. ది ప్యారడైజ్' సినిమా నిర్మాణం అనుకున్నదానికంటే ఎక్కువ సమయం తీసుకుందని, దీనివల్ల చిరంజీవి సినిమా షెడ్యూల్ దెబ్బతిందని తెలిపారు. "నిజానికి ఈపాటికి చిరంజీవి గారి సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉండాల్సింది. కానీ 'ది ప్యారడైజ్' ఆలస్యమవ్వడంతో కుదరలేదు. దీనిపై మేము ఇంకా కూర్చుని చర్చించుకోలేదు. దీనికి మరికొంత సమయం పడుతుంది" అని నాని స్పష్టం చేశారు. ఈలోగా చిరంజీవి కూడా కొన్ని ఇతర సినిమాలను పూర్తి చేశారని ఆయన పేర్కొన్నారు.2024 డిసెంబర్ లో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. చిరంజీవి కెరీర్‌లోనే 'అత్యంత వయొలెంట్ సినిమా'గా ఇది రానుందని ప్రచారం జరగడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. యంగ్ టాలెంటెడ్ డైరక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో ఈ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, చిరంజీవి, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డేట్లు తిరిగి సర్దుబాటు అయ్యాక మాత్రమే ఈ ప్రాజెక్ట్‌పై తదుపరి అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

చరణ్ నెక్ట్స్.. టార్గెట్ ఫిక్స్



రామ్ చరణ్ తో సుకుమార్ సినిమా అంటే.. రంగస్థలం మూవీకి మించిన అంచనాలు కచ్చితంగా ఉంటాయి. ఇప్పుడు ఆ కాంబో మళ్లీ సెట్స్ పైకి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. సినిమా ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, ఎప్పుడు రిలీజ్ చేయాలనే విషయంలో కూడా సుకుమార్ క్లియర్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నారనే టాక్ వినిపిస్తోంది. పెద్ది తర్వాత చరణ్ చేస్తున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. అయితే రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ఇప్పుడు ఆ సినిమాకు సంబంధించిన లాంచింగ్ పై ఇన్ఫర్మేషన్ బయటకు వచ్చింది. దసరా సందర్భంగా ఈ నెల 16 నుంచి 20 మధ్యలో సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దసరాకు చరణ్- సుకుమార్ సినిమా అఫీషియల్ గా మొదలయ్యే ఛాన్స్ ఉందన్నమాట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది. లాంచింగ్ తర్వాత కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభించి.. నాన్ స్టాప్ గా షూటింగ్ కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దాదాపు ఏడాదిలో సినిమాను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారట. ఇక డిసెంబర్ లో షూటింగ్ మొదలై ఏడాదిలోపే సినిమా పూర్తయితే.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మంచి ఛాన్స్ ఉంటుంది. అందులో కూడా 2028 సంక్రాంతి లేదా సమ్మర్ ను టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాలీవుడ్ లో చర్చ జరుగుతోంది. అంటే సినిమా లాంచింగ్ నుంచి రిలీజ్ వరకు ముందుగానే ఓ టైమ్ లైన్ పెట్టుకుని టీమ్ వర్క్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాజెక్టుపై అంచనాలు పెరగడానికి మరో రీజన్ సుకుమార్ గత సినిమాలే. పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా రేంజ్ లో తన మార్క్ చూపించిన ఆయన.. ఇప్పుడు చరణ్ మూవీని ఎలాంటి స్టోరీతో రూపొందిస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. రంగస్థలంలో చరణ్ ను పూర్తిగా కొత్త యాంగిల్ లో చూపించిన సుకుమార్.. ఈసారి కూడా అలాంటి కొత్త ట్రీట్మెంట్ తో వస్తారా అనే చర్చ జరుగుతోంది.